# ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు



నెన్నెల : బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి : చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య
- బతుకమ్మ చీరలు పంపిణీ

నెన్నెల, అక్టోబర్ 4 : దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని, మన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరో సారి గెలిపించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పేర్కొన్నారు. బుధవారం నెన్నెల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, జడ్పీటీసీ శ్యామల, ఎంపీడీవో వరలక్ష్మి, తహసీల్దార్ ప్రకాశ్, సింగిల్ విండో చైర్మన్ మేకల మల్లేశ్, రైతు బంధు సమితి అధ్యక్షుడు అశోక్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాగర్ గౌడ్, ఎంపీటీసీలు తిరుపతి, కమల, కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, సర్పంచ్‌లు, నాయకులు రాంచందర్, భీమాగౌడ్, ప్రతాప్ రెడ్డి, మొండన్న తదితరులు పాల్గొన్నారు.

**సంక్షేమ పథకాలకే ప్రాధాన్యం**

బెల్లంపల్లిరూరల్, అక్టోబర్ 4: ప్రజలందరికీ మేలు చేసే సంక్షేమ పథకాల అమలుకే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నదని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు బుధవారం మండలంలోని మాలగురిజాల గ్రామంలో ప్రభుత్వం దసరా కానుకగా అందించనున్న బతుకమ్మ చీరలు, యువతకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన్నయ్య స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం పంపిణీ చేసే చీరెల విలువ చూడకుండా మహిళలపై చూపుతున్న ప్రేమను అర్థం చేసుకొని తమ దీవెనలందించాలని కోరారు. సెల్‌ఫోన్ ప్రభావంతో యువత క్రీడలపై ఆసక్తిని కోల్పోతున్నారన్నారు. యువత కోసం క్రీడాప్రాంగణాలను ఏర్పాటు చేసి క్రీడా కిట్లను ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని తెలిపారు. కాంగ్రెస్ పాలిస్తున్న రాజస్థాన్, కర్ణాటక, చత్తీస్‌గఢ్ ,బీజేపీ పాలిస్తున్న మహారాష్ట్రలో కేవలం రూ.500, మోదీ పాలిస్తున్న గుజరాత్‌లో రూ 600 పింఛన్ ఇస్తున్నారని తెలిపారు. రైతుకు పెట్టుబడి సాయం అందించిన ప్రభుత్వం తెలంగాణలో తప్ప మరెక్కడా లేదన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ప్రజలెవరూ నమ్మవద్దన్నారు. తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించి, మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ తొంగల సత్యనారాయణ, ఎంపీపీ గోమాస శ్రీనివాస్, సర్పంచ్ గోమాస అశోక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సింగం గణేశ్‌గౌడ్, చంద్రవెల్లి సర్పంచ్ టీ అశోక్‌గౌడ్, ఎంపీటీసీ శకుంతల, బీఆర్ఎస్ నాయకులు కొమ్మెర లక్ష్మణ్,రామగోని అశోక్‌గౌడ్,గాజుల వెంకటేశ్వర్‌గౌడ్, తహశీల్ధార్ మధుసూదన్, ఎంపీడీవో డీ రాజేందర్, పలువురు అధికారులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, ఐకేపీ మహిళలున్నారు.

**ఆదివాసీ మన్నెవార్ సంఘ భవనానికి శంకుస్థాపన**

బెల్లంపల్లిరూరల్, అక్టోబర్ 4: బెల్లంపల్లి మండలంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల సమీపంలో ఆదివాసీ మన్నెవార్ సంఘ భవనానికి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య శంకుస్థాపన చేశారు. ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మన్నెవార్ సంఘ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం**

బెల్లంపల్లి, అక్టోబర్ 4: నియోజవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను మొత్తం పూర్తి చేస్తామని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య స్పష్టం చేశారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో రూ. 40 లక్షలతో సీసీ రోడ్లు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులు, 31వ వార్డులో రూ. 42లక్షలతో సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, కౌన్సిలర్లు గెల్లి రాజలింగు, షేక్ అఫ్సర్, గోసిక రమేశ్, నెల్లి శ్రీలత, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పథకాలకు ఆకర్షితులై పార్టీ లోకి..**

బెల్లంపల్లి, అక్టోబర్ 4:సీఎం కేసీఆర్ అవలంబిస్తున్న బీఆర్ఎస్ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు. ఇతర పార్టీలకు చెందిన 20 మంది నాయకులు, కార్యకర్తలు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బీజీ. శంకర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**తాండూర్‌లో..**

తాండూర్, అక్టోబర్ 4 : అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెంది సుఖ సంతోషాలతో ఉండేలా చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య అన్నారు. బుధవారం బోయపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ డీ రోహిత్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, సర్పంచ్ భీమ సునీత, ఎంపీటీసీ మాసాడి శ్రీదేవితో కలిసి వారు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గిర్దావార్ మురళీధర్ రావు, ఉప సర్పంచ్ రౌతు వెంకటేశం, కార్యదర్శి రమేశ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**బతుకమ్మ చీరల పంపిణీ**

బెల్లంపల్లి(కన్నెపల్లి) అక్టోబర్ 4: కన్నెపల్లిలోని రైతు వేదికలో బతుకమ్మ చీరలను ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పంపిణీ చేశారు. అనంతరం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్‌ను యువతకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోనగిరి నిరంజన్ గుప్తా, మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు. కన్నెపల్లి లో రూ. 31 లక్షల వ్యయంతో నిర్మించిన మండల విద్యావనరుల కేంద్రాన్ని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రారంభించారు. ఆనందపూర్ గ్రామంలో రూ. 5 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డును ప్రారంభించారు.



కన్నెపల్లిలో ఎమ్మార్సీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



బెల్లంపల్లి : పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



తాండూర్: బోయపల్లిలో చీరలు పంపిణీ చేస్తున్న నాయకులు

## జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికైన విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న మున్సిపల్ కమిషనర్

బెల్లంపల్లి, అక్టోబర్ 4: మంచిర్యాల జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికైన బెల్లంపల్లి పట్టణానికి చెందిన విద్యార్థులను బుధవారం ఏఎంసీ గ్రౌండ్ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అభినందించి శాలువాతో సత్కరించారు. ఇటీవల మంచిర్యాలలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రికెట్ పోటీల్లో అండర్-14 విభాగంలో ఏ. కుందన్, ఆర్.అభినవ్, ఆర్.రిత్విక్, టీ పవన్ సుత, అండర్-17 విభాగంలో సాత్విక కనబరిచి నిర్మల్‌లో జరగబోయే జోనల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ కోచ్ విజయ్, సీనియర్ క్రీడాకారులు వేణు, శ్రీనివాస్, తిరుపతి, ఉమా మహేశ్, గణేశ్ పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ అందజేత

బెల్లంపల్లి, అక్టోబర్ 4: పట్టణంలోని తిలక్ స్టేడియం గ్రౌండ్ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కేసీఆర్ స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులు చదువుతో పాటుగా క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. సరదాగా కాసేపు బ్యాట్ పట్టి క్రికెట్ ఆడి యువతలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సదర్శన్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు, క్రీడాకారులు, పీఈటీలు పాల్గొన్నారు.



బెల్లంపల్లి : క్రీడా కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



భీమిని : పరికరాలు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

**భీమిని మండలంలో..**

భీమిని,అక్టోబర్ 4 : భీమిని మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం భీమిని, బిట్టూరుపల్లి, పెద్దపేట, మల్లీడి గ్రామాల యువకులకు మార్కెట్ కమిటీ చైర్మన్ బోనగిరి నిరంజన్‌గుప్తా, జడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరి క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సఫ్దర్ అలీ, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

## శిక్షణ పొందుతూ చదువు చెప్పడం అభినందనీయం



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ బీ రాహుల్

కాసిపేట, అక్టోబర్ 4 : వృత్తి నైపుణ్య శిక్షణ పొందుతూ నిరక్షరాస్యులకు చదువు చెప్పడం అభినందనీయమని అదనపు కలెక్టర్ బీ రాహుల్ పేర్కొన్నారు. బుధవారం కాసిపేట మండలంలోని దేవాపూర్‌లో వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించిన 100 రోజుల కుట్టు శిక్షణ మూల్యాంకనంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాహుల్ పాల్గొని మాట్లాడారు. గ్రామంలో అక్షర వలంటీర్లకు 100 రోజుల కట్టు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఉత్తీర్ణులైన వారందరికీ వృత్తి నైపుణ్య ధ్రువీకరణ పత్రాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యా శాఖ ఇన్‌చార్జి అధికారి ఏ పురుషోత్తం నాయక్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గా ప్రసాద్, పీపుల్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ గౌరవాధ్యక్షుడు రెడ్డిమల్ల ప్రకాశం, డీఆర్పీలు పోకల వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ సఖీ ప్రెసిడెంట్ బండ శాంకరి, హెచ్ఎం రాథోడ్ రమేశ్, ట్రైనర్ సంధ్యా రాణి, అక్షర వలంటీర్లు, మహిళలు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి కృషి



చేపపిల్లలు వదులుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

తాండూర్, అక్టోబర్ 4 : దేశంలోనే ఎక్కడా లేని ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేసి మత్స్యకారులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య అన్నారు. ప్రభుత్వం మత్స్యకారులకు వంద శాతం సబ్సిడీపై అందించిన ఉచిత చేప పిల్లలను బుధవారం తహసీల్దార్ డీ రోహిత్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, సర్పంచ్ భీమ సునీత, ఎంపీటీసీ, బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు కంపెల చిన్నయ్య, మత్స్యకార సంఘం సభ్యులతో కలిసి బోయపల్లి వెల్మలవాని చెరువులో వదిలారు. మండల వ్యాప్తంగా ఉన్న 28 చెరువులు, కుంటల్లో చేపల పెంపకం కోసం ప్రభుత్వం 12 లక్షల చేపపిల్లలను పంపిణీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రౌతు వెంకటేశం, మత్స్యకార సంఘం సభ్యులు ఉప్పుట్ల సంతోష్, పెద్దబోయిన చిన్న రాజేశం, పెద్దబోయిన మహేశ్, ఉప్పుట్ల రామయ్య, పెద్దబోయిన పెద్ద రాజేశం తదితరులున్నారు.

## నిరుపేదల ఆకలి తీర్చడం అభినందనీయం

బెల్లంపల్లి, అక్టోబర్ 4: నిరుపేదల ఆకలి తీర్చడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్నారు. జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద ప్రతి వారం ఏర్పాటు చేస్తున్న అన్నదాన కార్యక్రమం బుధవారంతో 200 వారాలకు చేరుకున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమిషనర్ హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు దాతలు ముందుకు వచ్చి సేవాసమితికి చేయూతనందించి సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవాసమితి అధ్యక్షుడు ఆడెపు సతీశ్, కౌన్సిలర్లు గెల్లి రాజలింగు, భూక్యా రామునాయక్, నాయకులు రాజులాల్ యాదవ్, సూరం బానేశ్, చిట్యాల మధు, జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలు, జనహిత సేవా సమితి సభ్యులున్నారు.

**అన్నదానం కోసం స్థలం కేటాయించాలి**

బెల్లంపల్లి, అక్టోబర్ 4: జనహిత అన్నపూర్ణ అన్నదానం నిర్వహణ కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని ఆర్డీవో కాసబోయిన సురేశ్‌కు జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీశ్, సభ్యులు వినతిపత్రం ఇచ్చారు. కాంటా చౌరస్తాలో కార్యక్రమం ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెల్లడించారు. ఆర్డీవో సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఓటర్ జాబితా ప్రదర్శన

తాండూర్, అక్టోబర్ 4 : మండలంలోని 37 పోలింగ్ బూత్‌లలోని 26,169 మంది ఓటర్ల తుది జాబితాను అన్ని పోలింగ్ బూత్‌ల వద్ద బూత్ లెవల్ అధికారులు ఓటరు జాబితాను అతికించారు. బుధవారం తహసీల్దార్ డీ రోహిత్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ బోయపల్లిలోని పోలింగ్ బూత్‌లను సందర్శించి ఓటర్ జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటరు జాబితాలోని పేర్లను ప్రతి ఓటరు సరిచూసుకోవాలని వారు కోరారు. వీరి వెంట సర్పంచ్ భీమ సునీత, ఎంపీటీసీ, బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, ఉప సర్పంచ్ రౌతు వెంకటేశం, గిర్ధావార్ మురళీధర్‌రావు, కార్యదర్శి రమేశ్ ఉన్నారు.